# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో.. డైట్ విభాగం ఆకస్మిక తనిఖీ

**: ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి**

**కర్నూలు హాస్పిటల్ మే 7 ప్రభాతవార్త :**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు ఆసుపత్రిలోని డైట్ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహార నాణ్యత, పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటశాలలో ఆహారం తయారీ విధానం, పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. అలాగే రోగుల సహాయకులతో మాట్లాడి భోజనం రుచి, సమయపాలన గురించి వివరాలు తెలుసుకున్నారు. రోగుల ఆరోగ్యానికి నాణ్యమైన ఆహారం అత్యంత ముఖ్యమని



పేర్కొన్న సూపరింటెండెంట్, డైట్ విభాగంలో ఎల్లప్పుడూ శుభ్రత, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్.ఎం.ఓ డాక్టర్ వెంకట రమణ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా.. నిరంతర పర్యవేక్షణ..!

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, మే 7, ప్రభాతవార్తః**

నగరంలో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం ఆయన ఆశోక్‌నగర్ పంప్‌హౌస్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. ఇటీవల 600 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తులకు గురికాగ కేవలం 5 గంటల్లో మరమ మ్మత్తులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సమర్థవంతంగా పనిచేసిన అధికారులను కమిషనర్ అభినందించారు. ఈసందర్భంగా నీటి నాణ్యతలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ నగరంలో నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పుడు అందుబాటులో ఉంటూ లీకేజిలను వెంటనే గుర్తించి ఆరికట్టాలని అదేశించారు. స్కాడా వ్యవస్థ సేవలను



సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు 7వ శానిటేషన్ డివిజన్‌లోని ఆశోక్‌నగర్ ప్రాంతంలో మస్టర్‌ను తనిఖీచేశారు. ఈకార్యక్రమంలో ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నిజా.. నిజాలు.. తెలుసుకొని మాట్లాడాలి

**టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆదోని మే 7 ప్రభాతవార్త :**

వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. గురువారం ఆమెను విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత భవనం నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది. అయితే అదే కార్యక్రమంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ప్రెస్మీట్లో మాట్లాడిన తీరు పూర్తిగా అసత్య ప్రచారానికి నిదర్శనం. మా పార్టీపై విమర్శలు చేయడం వైసీపీ నాయకులకు కొత్త విషయం కాదు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి మొదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వారి నాయకులు, కార్యకర్తలు, పేటియం బ్యాచ్ల వరకు అందరికీ ఒకే అలవాటు అబద్ధాలను పదేపదే ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం. ఎస్వీ మోహన్ రెడ్డి రెండు ఎకరాల స్థలంలో టిడిపి కార్యాలయం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు" అని చెప్పడం పూర్తిగా అవాస్తవం. ఆయనకు నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. అది రెండు ఎకరాల స్థలం కాదు, ఒకటిన్నర ఎకరాల స్థలం మాత్రమే. ఆర్ బి క్వార్టర్స్ పరిధిలో ఉన్న ఈ స్థలాన్ని పార్టీ కార్యాలయం కోసం కేటాయించాలని ప్రభుత్వానికి అధికారికంగా దరఖాస్తు చేయడం జరిగింది. ఇది ఈరోజు మొదలైన అంశం కాదు. గత పది సంవత్సరాలుగా మా పార్టీ పెద్దలు, అప్పటి జిల్లా అధ్యక్షులు, నాయకులు నిరంతరం ఆ స్థలం కోసం ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. ప్రజలకు సేవ చేసే రాజకీయ పార్టీకి శాశ్వత కార్యాలయం అవసరమనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం కొనసాగుతోంది. ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం దురదృష్టకరం. అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్య ఆరోపణలు



చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారు. ఇంకో విషయం... "వందేళ్ల దాటిన చెట్లను తొలగించి పర్యావరణానికి ఇబ్బంది కలిగిస్తున్నారు" అని ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం కూడా పూర్తిగా అవాస్తవం. మా ప్రభుత్వం మీ నాయకుడు లాగా చెట్లను నరికి పరదాలు కట్టుకొని తిరిగే ప్రభుత్వం కాదు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి మరియు ప్రకృతి మధ్య సమతౌల్యం పాటించే ప్రభుత్వం మా తెలుగుదేశం ప్రభుత్వం. ప్రజలకు ఉపయోగపడే శాశ్వత పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం జరుగుతున్న కార్యక్రమాన్ని రాజకీయ విమర్శల కోసం వక్రీకరించడం మానుకోవాలి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ఎవరు అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు, ఎవరు కేవలం అబద్ధపు ప్రచారాలతో కాలం గడుపుతున్నారో ప్రజలకు బాగా తెలుసు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష విజేతలకు.. జేసీ అభినందనలు

**కర్నూలు, మే 07, ప్రభాతవార్త :**

సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష 2026లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి దేశ సేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు.



కఠినమైన క్రమశిక్షణ, పట్టుదలతో చదివి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. సైనిక్ స్కూళ్లలో లభించే శిక్షణను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో దేశ రక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని మరింత మంది విద్యార్థులు ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చేరేందుకు ఈ విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అన్నక్యాంటీన్ నిర్వాహకులపై కమిషనర్ అసహనం



**– సూపర్‌వైజర్ తొలగింపునకు ఆదేశం**

**కర్నూలు మున్సిపల్, మే 7, ప్రభాతవార్తః**

నగరంలో వై జంక్షన్ సమీపంలో వున్న అన్నక్యాంటీన్ నిర్వాహకులపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్యాంటీన్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. గతంలో తనిఖీచేసిన సమయంలో సైతం ప్రస్తుతం సైతం టోకెన్ల కౌంటర్ వద్ద నిర్వాహకుడు అందుబాటులో లేకపోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అన్నక్యాంటీన్ సిటి సూపర్‌వైజర్‌కు ఫోన్‌చేసి సంబంధిత నిర్వాహకుడిని మార్చాలని అదేశించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నక్యాంటీన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని నిర్వాహకుడు ఎప్పుడు అందుబాటులో ఉండాలని అదేశించారు. టోకెన్ల పంపిణి భోజనం వడ్డనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహారిస్తు క్యాంటీన్ పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

# బస్టాండులో స్వచ్ఛతపై అవగాహన

**నంద్యాల హాస్పటల్,మే 7,ప్రభాతవార్త:**

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ఏపిఎస్ ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో మేనేజర్ మాధవీలత, శానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. బంస్టాండు పరిసర ప్రాంతాల్లోని పూల, పండ్ల వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు, చిన్న వ్యాపారస్తులతో అధికారులు సమావేశమై ప్లాసింక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రోడ్లపై కాల్వలలో చెత్తను వేయకుండా తప్పని సరిగా డస్ట్‌బిన్‌లలో వినియోగించుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని అవగాహన కల్పించారు. స్వచ్ఛమైనా నంద్యాలఅ కోసం ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో.. వైద్యులు అందుబాటులో ఉండాలి

**: వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే కోట్ల**

**డోన్, మే 7, ప్రభాతవార్త :**

ప్రభుత్వ వైద్యశాలలో సంబంధిత వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించేలా ఉండాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారము పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఆసుపత్రులలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వైద్య అధికారులకు సూచించారు అత్యవసర మందులు పరీక్ష సదుపాయాలు ఇతర



మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్న ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యతని తెలిపారు అదేవిధంగా ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు రోగుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ఆసుపత్రుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని వైద్య అధికారులకు సూచించారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ టిడిపి నాయకులు వలసల రామకృష్ణ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులువెంకట నాని పల్లె శ్రీనివాస్ యాదవ్ సీమ సుబ్బారెడ్డి పాల్గొన్నారు

# తిరుపతి ఎకనామిక్ రీజియన్‌పై సమీక్ష..

**: మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్న జేసీ నూరుల్ ఖమర్**

**: తిరుపతి అధికారులతో సమన్వయం చేసుకుని కార్యాచరణ చేపట్టాలని సూచన**

**కర్నూలు, మే 07, ప్రభాతవార్త :**

తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు అంశంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన అన్ని విభాగాల సమాచారం, ప్రాథమిక డేటా, వనరుల వివరాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని పరిశ్రమలు, ఏపీఐఐసీ, ఉపాధి, రహదారులు మరియు భవనాలు, పర్యాటక శాఖ అధికారులకు సూచించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఇప్పటికే తిరుపతిలో ప్రారంభమైన నేపథ్యంలో అక్కడి అధికారులతో సమన్వయం పెంచుకుని, అవసరమైన విధానాలు, ప్రణాళికలు, అమలు



ప్రక్రియలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, సీపీవో భారతి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఉపాధి కల్పన అధికారి దీప్తి, పర్యాటక అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా.. లక్ష్మమ్మవ్వ రథోత్సవం..!

**ఆదోనిలీగల్, మే 07, ప్రభాతవార్త;**

ఆదోని శ్రీ లక్ష్మమ్మ అవ్వ జన్మస్థలమైన ఆలూరు మండలం మూసానహల్లి గ్రామంలో లక్ష్మమ్మ అవ్వ రథోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం వంశ పారంపర్య దధ్మకర్త రాయచోటి రామయ్య కుమారుడు రాయచోటి సుబ్బయ్య ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఉదయం లక్ష్మమ్మ దేవాలయంలో గంగపూజ, పుష్పాలంకరణ, ఆకుపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. లక్ష మ్మవ్వ రథోత్సవ వేడుకలకు వేలాది మంది భక్తజన సందోహం నడుమ పల్లకి మహోత్సవం





రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎస్ఐ మన్మథవిజయ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచోటి సుబ్బయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తలనొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, మే 7, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొప్పుల సుధాకర్‌రెడ్డి భార్య కొప్పుల సౌజన్య (37) చాల కాలం నుండి తలనొప్పితో బాధపడుతుండేది. తలనొప్పిని భరించలేక గురువారం తెల్లవారు జామున ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరెతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తండ్రి చెన్నపురెడ్డి సంజీవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.



# జాతీయ రహదారిపై.. అదుపుతప్పి బైక్ బోల్తా..!

**: ఇద్దరికీ గాయాలు...**

**వెల్దుర్తి, మే 7,ప్రభాతవార్త**

వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లేపల్లి, హెచ్ పి పెట్రోల్ బంక్ మధ్యన (యన్ హెచ్ 44) జాతీయ రహదారిపై గురువారం బైక్ అదుపుతప్పి ఇద్దరికీ గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు డోన్ పట్టణంలోని తారకరామా నగర్ చెందిన చెందిన సయ్యద్ గఫూర్, అతని తల్లి షకీలాబితో కలిసి మోటార్ సైకిల్ (ఏపీ 21 పి 0147) పై డోన్ నుండి కర్నూలుకు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడడంతో గఫూర్ కు తలకు తీవ్ర గాయమైనది. షకీలా బి కి స్వల్ప గాయములు కాగా చికిత్స నిమిత్తము అంబులెన్స్ నందు వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపగా మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ కు పంపారు





# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి..

: జిల్లాలో రెండు రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం

**గోనెగండ్ల, మే 7, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రత్యేక పాఠశాలలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని డీఈవో సుధాకర్ పిలుపుని చ్చారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించా లని కోరుతూ సంతమార్కెట్ నుంచి కురువ పేట పాఠశాల వరకు విద్యార్థులు,ఉపాధ్యాయులచే ర్యాలీ నిర్వహించారు.కురువ పేటలో బడిఈడు ఉన్న పిల్లలను ఐదు మంది చిన్నారులను ఒకటవ తరగతిలో చేర్పించేందుకు అడ్మిషన్లను డీఈవో ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోకంటే కర్నూలుజిల్లాలో ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు ఎక్కువ అని ఆయన తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటంవల్ల విద్యార్థులకు మంచి విద్య అందుతుందన్నారు. అందులోను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్ వాడీ కేంద్రం లో ఉన్న ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.రెండు రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.1వ తరగతి నుంచి 9వతరగతి వరకు డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు మంచిఫలితాలను సాధించాయని తెలిపారు. గత ఏడాదిలో 49 శాతం పాస్ అయితే ఈఏడాది 59 శాతంకు పెడిగిందన్నారు.పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వార ఈ ఫలితాలు వచ్చాయన్నారు.అలాగే ప్రస్తుతం పదవ తరగతిలో సబ్జెక్టులు తప్పిన వారికోసం ఆయా ప్రభుత్వ పాఠశాలలో 20రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తప్పిన సబ్జెక్ట్ లో ఫాస్ అయి రెగ్యూలర్‌గా ఇంటర్‌మీడియట్‌లో చేరవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ సీఎంవో ధనరాజ్, ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, హెచ్‌ఎంలు రవిప్రకాష్, ఎల్లప్ప, రాముడు, రహంతుల్లా, ఉపాధ్యాయులు దిలీప్‌కుమార్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయతీకి ఐఎస్‌వో గుర్తింపు

**గోనెగండ్ల, మే 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ యొక్క నిర్దిష్ట కాలమాన సేవలు,మెరుగైన నిర్వహణ, ప్రజాసేవ, రికార్డుల భద్రత,విశేష అభివృద్ధి కార్యక్రమాలు తదతర విషయాలను పరిగణలోకి తీసుకొని సర్వేలుజరిపి ఐఎస్‌వో సర్టిఫికేట్‌కు అర్హత గోనెగండ్ల మేజర్ గ్రామపంచాయతీ పొందిందని టీక్యూఎస్ సంస్థ ప్రతినిధి ప్రేమానంద్,కమీషనర్ కార్యాలయం నుంచి ఇమామ్, సాయికృష్ణ తెలిపారు. రికార్డులను, సిబ్బంది పనితీరును కార్యాలయం నిర్వహణకు సంబంధిం చిన పనితీరును వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాబీవృద్ధి శాఖ ఆదేశాలతో ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ శ్రీకృష్ణతేజ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 56 జిల్లాలో జిల్లాకు ఒకటి చొప్పున ఎంపిక చేయడం జరిగిందన్నారు.వాటిలో మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 24 పంచాయతీలు ఏఎస్‌వో సర్టిఫికేట్‌లు పొందేందుకు అర్హత పొందాయని పేర్కొన్నారు.ఇందులో బాగంగా సర్టిఫికేట్ పొందేం దుకు గాను గోనెగండ్ల పంచాయతీ 19వ పంచాయతీగా గుర్తింపు పొందిందన్నారు.ఇది గోనెగండ్ల పంచాయతీకి ఎంతో గర్వకారణం అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్యదర్శి సతీష్‌కు సర్టిఫికేట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ గోనెగండ్ల తరుపున తాను ఐఎస్‌వో సర్టిఫికేట్ అందుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ సర్టిఫికేట్‌తో పంచాయతీ సిబ్బందిపై మరింత బాద్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన,శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ మలాంగ్, సచివాలయ ఉద్యోగులు నాగజ్యోతి, షఫి, సుభాన్, అనిల్, పాల్గొన్నారు.



## రైతుల కొరకు పనిముట్లు సిద్ధం..

: ఏఓ శివశంకర్

**ఎమ్మిగనూరు, మే 7, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలంలోని రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిదని వ్యవసాయ అధికారి శివశంకర్ పత్రిక సమావేశం లో గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పనిముట్లు కావలసిన రైతులు మీ రైతు సేవ కేంద్రంలో ముందుగా దరఖాస్తు, అప్లై చేసుకోవలెను ఈ నెల 5 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు దరఖాస్తుతీస్కోంటారని 20 తేదీ నుండి 22 వా తేదీ వరకు రైతులుకు మార్పులు చేర్పులు ప్రక్రియ, 23 తేదీ నుండి 25వ తేదీ వరకు లాటరీ ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో లాటరీ ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారులను ఎంపిక చేస్తారని, ఎంపిక చేసిన రైతులను మే 26వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు రైతులకు నాన్ సబ్సిడీ పోర్షన్ కట్టడానికి అవకాశం కల్పిస్తారు, 26తేది ను2డి వచ్చే నెల 26లోపు యంత్ర పరికరాలు రైతులకు డెలివరీ చేస్తారు, సన్న కారు, ఎస్సీ మరియు ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, జనరల్ కేటగిరి రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి అనుమతులు వచ్చాయి. వ్యవసాయ యంత్ర పరికరాలు ఏమనగా. ట్రాక్టర్ పరికరాలు, విత్తడం, నాటడం, మరియు త్రవ్వే యంత్రాలు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు మరియు మినీ ట్రాక్టర్లు 40 హేచ్ పి లోపు,పవర్ టిల్లర్లు,హార్వెస్టింగ్ నూర్పిడి యంత్రాలు..తదితర పరికరాలు రైతులకు అందు బాటులో ఉన్నాయి. కావునా రైతులు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## ఏపీటీఎఫ్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**ఆత్మకూరు, మే 7, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని హోలీ క్రాస్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు బి. మాధవస్వామి అధ్యక్షతన జరిగినది. ఏపీటీఎఫ్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం. షేక్ ఉమ్మర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నగిరి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులుగా ఎం. శేషయ్య, అసోసియేట్ అధ్యక్షుడి గా మల్లెల పుల్లయ్య; అదనపు కార్యదర్శిగా ఎం స్వామినాథం, జిల్లా ఉపాధ్యక్షులుగా జి. లింగమయ్య, బి. సుంకన్న, బి. శ్రీదేవి, పి. తులసీశ్వర రెడ్డి. జిల్లా కార్యదర్శులుగా మనపాటి రవి, డి. శ్రీరాములు, ఎం. వెంకట రాముడు, ఎం. పవన్ కుమార్, నగిరి వెంకటేశ్వర్లు, కె.ఓబులేషు, జి. చిన్న చెన్నయ్య మరియు జిల్లా మహిళా కార్యదర్శులుగా ఇ.బేబీ రాణి, డి. ధనలక్ష్మి దేవి, ఎం. లక్ష్మి సరస్వతి, శ్రీ సి నాగ శైలజ అలాగే 18 మంది రాష్ట్ర కౌన్సిలర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. ఇస్మాయిల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు మాట్లాడుతూ 12వ వేతన సవరణ కమిషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. షేక్ ఉమ్మర్, నగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని అలాగే ఏపీటీఎఫ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు , రాష్ట్ర కౌన్సిలర్లు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా శాఖ పక్షాన ఉద్యమాభివందనాలు తెలియజేశారు.



## వేసవి తాపము పేరుతో ప్రజలసొమ్ము మంచినీళ్లగా ఖర్చు

: చలుపందిరలు పేరుతో గాలి వీస్తే కూలి పోయే కర్రలు : ప్రయానికులకు పొంచి ఉన్న ప్రమాదము

**నంద్యాల, మే 7, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద వేసవి తాపము తీర్చేందుకు ఏర్పాట్లు చేసిన చలువ పందిరలు గాలి వీస్తే కూలి పోయే కర్రలతో నిర్మాణము చేపట్టముతో ప్రయానికులకు ప్రమాదము పెంచి ఉంది.ఇలాంటి పద్మావతి నరులో కనిపిస్తోంది. పద్మావతి నగరు కూడళ్లో చలుపందిరి రూపములో ప్రమాదము ఎవరికిని గాయపరుస్తామా అంటు ఎదరుచూస్తుంది. చిన్ని పాటి గాలు వీస్తే విరిగి పోయే కర్రలు వాటికి వాడటము అవి నేలకు ఒరికి ప్రమాదములో రూపముతో ఎవరిక మీద పడుదామా అనే ఎదరు చూసే విదముగా కనిపిస్తున్నాయి ఈ చలువ పందిరలకు ప్రతి సంవత్సరము లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.అయితే తాత్కిలికము కాకుండా ఏకంగా దీర్గ కాలం ఉండే విదముగా చేసి ఇన్నిలక్షలు కర్చు కావనే వాదనలు ఉన్నాయి. ముఖ్యంగా వీటి పేరుతో కొందరు జేబులు నిండుతున్నాయనే అరోపనలు ఉన్నాయి. మున్సపాల్టి ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో వేసవి నాశిరకము పందిరులు వేస్తున్నారనే వాదనుల ఉన్నాయి. ముఖ్యంగా నిశిరకము కర్రలు వడటముతో పద్మావతీ నగరులో ఇప్పటికే మూడు సార్లు పందిరముల నేలకొరిగాయి. ఇటీవల నాల్గు రోజుల క్రితము వీచిన గాలులకు ఈక్కడి పందిరిళ్ల కర్రలు విరిపోయినా అదికారులు పట్టించుకోవమదు లేదు. ఎండలకు ప్రయానికులు వేగముగా వచ్చి పందిరి వద్ద అగి జరుగబోవు ప్రమాదమును గమనించే స్థితితో వారు ఉందరు కాబట్టి రాబోవు రోజులన్ని గాలి వానలే కాబట్టి అదికారులు ప్రయానికులు మీద ఉంచి కర్రలను గిట్టిగ దలోతులోకి పాతి జరుగ బోవు ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## ఆలయాల్లో దూప,దీప నైవేద్యాల కోసం ఆరు ఆలయాలు ఎంపిక

**ఆలూరు, మే 7, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ కేంద్రం లో ఉన్న గ్రామ దేవతలు సుంకులమ్మ , మారెమ్మ, ఆంజనేయస్వామి తో పాటు మరో మూడు దేవాలయాలకు ఎలాంటి ఆదాయ మార్గాలు లేక పూజారులు ఉన్న వారివి జీవనాధారం లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ఆలూరు కు చెందిన గుంటూరు జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ముఖ్యమంత్రి చాంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అందులో పని చేసే పూజారిని ఆదుకోవాలని ధూప దీప నైవేద్యం కింద రూ.10 వేల ప్రతినెల చెల్లించే విధంగా దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు.. రూ.7 వేలు ఆలయ నిర్వహణకు,రూ.3 వేలు అర్చకుడు కి గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా అర్చకులు రామాంజినేయులు,వడ్డే జయమ్మ, గోపలయ్య స్వామి, బెస్త రామాంజనేయులు, కొమ్ము మారెప్ప, విడపనకల్లుఉలిగప్ప లు హర్షం వ్యక్తం స్వామి,లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు , దేవాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి , పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కు కృతజ్ఞతలు తెలియజేశారు..



## బందే షావలి దర్గాలో గంధం కార్యక్రమం..

**చాగలమర్రి రూరల్ , మే 7: ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చాగలమర్రిలో పెద్దమకాణం వీధిలో వెలసిన బందే షావలి, మాబు సుభాని, షాబు షావలి ఉరుసు మహోత్సవంలో భాగంగా గంధం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గురువారం కమిటీ సభ్యులు తెలిపారు. 6 న ఉరుసు, 7న గంధం, 8న భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం రాత్రి కర్ణాటక ఖవాలి బృందం భక్తి గీతాలు ఆలపిస్తారు.



## కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు..

**చాగలమర్రి, మే 7, ప్రభాతవార్త:** పంట సాగులేని సమయంలో ఎరువులు విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ అన్నారు. గురువారం ఆయన ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఏప్రిల్ మాసంలో పంటలేని సమయంలో యూరియా అమ్మకాలు జరిపినట్లు తనిఖీలలో తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. యూరియా అమ్మకాలు సంబంధించిన బిల్లులు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులు సరైన విధంగా లేని కారణంగా ఎరువుల దుకాణానికి ఈనెల 25వ తేదీ వరకు క్రయ విక్రయాలు జరుపకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎరువుల దుకాణం లైసెన్సును రద్దుచేసి అమ్మకాలను నిలుపుదల చేస్తామన్నారు. రాబోవు ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



## జనగణన, గృహ గణన సర్వే త్వరితగతిన చేయాలి..

**చాగలమర్రి, మే 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు, నియమ నిబంధనల మేరకు జన గణన, గృహ గణన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని చాగలమర్రి మండల తహసిల్దార్ ఫణీంద్రుడు తెలిపారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో సర్వే పని కోసం ఉపయోగించే పరికరాల కిట్లును సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన గృహ గణ సర్వేలో ఇంటింటా కుటుంబ వివరాలతో పాటు గృహాల వివరాలను కూడా సేకరిస్తారని తెలిపారు. ఇంటింటా సర్వే చేయడానికి, పర్యవేక్షణ చేయడానికి 81 మంది ఎన్యుమరేటర్స్ ను, 14 మంది వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు సూపర్వైజర్ గా పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. చార్జి ఆఫీసర్ గా తహసిల్దార్ తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు. ఇంటింటా సర్వే చేయడానికి వచ్చిన వారికి వివరాలను తెలియజేసి సహకరించాలని కోరారు.



## పండించిన పంటకు గిట్టబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం..

**డోన్, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం నాయకులు పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాదులు విమర్శించారు ఈ సందర్భంగా గురువారము డోన్ మార్కెట్ యార్డ్ నందు రైతులను ఉద్దేశించి మార్కెట్ యార్డ్ లో లోని కార్యాలయం దగ్గర ఆందోళన చేపట్టి అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు రైతులను విస్మరిస్తే ప్రభుత్వం పతనం కావాల్సిందేనని హెచ్చరించారు ప్రధానంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత వైసీపీకే దక్కిందని పేర్కొన్నారు అదేవిధంగా రైతు భరోసా కింద ప్రతి రైతుకు అందించడమే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించి రైతులకు అండగా నిలిచిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు అదేవిధంగా అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం కోసం తప్పుడు ప్రచారాలు చేసి అధికారం వచ్చాక రైతులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన పరిపాలనని విమర్శించారు అరటి తోటలు మొక్కజొన్నలు వేరుశెనగ పంటలు బుద్ద లు లకు గిట్టుబాటు ధర లేక రైతులు చేసిన అప్పులు రుణాలు తీర్చుకోలేక చాలా మదనపడుతుంటారని తెలిపారూ కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వర్ రెడ్డి సోమేశ్ యాదవ్ మల్లంపల్లి రామచంద్రుడు సోంపురం వేమారెడ్డి ఇంద్రనగర్ గద్దం సురేష్ గుమ్మకొండ సుధాకర్ రెడ్డి జాకీర్ హుస్సేన్ పూజారి వంశీ తదితరులు పాల్గొన్నారు



## లేగ దూడలకు సకాలంలో టీకాలు వేయించాలి

**డోన్, మే 7, ప్రభాతవార్త :** మేలు జాతి లేగ దూడలకు సకాలంలో టీకాలు వేయించాలని రైతులకు డాక్టర్ కే రాజశేఖర్ తెలిపారు గురువారం మండల పరిధిలోని సీసం గుంతల గ్రామంలో రాష్ట్ర గోకుల్ పథకం కింద మేలు జాతి దూడలను ప్రదర్శించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మేలు జాతి చూడడం వల్ల రైతులు అభివృద్ధి చెందుతారని తెలిపారు అదేవిధంగా 38 మేలు జాతి లేగ దూడలు ఒంగోలు దూడలు లేత గేద దూడలు రైతులు తీసుకురావడంతో రైతులను డాక్టర్లు అభినందించారు లేగదూడలు పుట్టిన వెంటనే జున్నుపాలు తాపించాలి అదేవిధంగా పే య దూడలకు నాలుగు మాసాలు వయసులో బ్రుస్ ఎల్లో టీకాలు తాపించాలని రైతులకు సూచించారు అదేవిధంగా రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద బహు వార్షిక పశుగ్రాసలు సాగు చేసుకోవాలని తెలిపారు మేలు జాతి పాడి పశువులను కృత్రిమ గర్భధారణ ద్వారా ఉత్పత్తి చేయడం ఈత ఈతకు మధ్య దూరం తగ్గించడం లేగ దూడలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించడం రైతులు ఎప్పటికప్పుడు దూడలపై ప్రత్యేక దృష్టి సారిస్తే రైతులు మరింతఅభివృద్ధి చెందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు డాక్టర్ పద్మావతి దేవి డాక్టర్ బాను తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..

**కర్నూలు అర్బన్, మే 7, ప్రభాతవార్త :** కల్లూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎల్. సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారులు 1 2 ఎం. శ్రీనివాసులు మరియు జి. వనజా కుమారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.షరీన్ నగర్ వైఎస్సార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొన్న డీఈఓ ఎల్. సుధాకర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఆరుగురు విద్యార్థులను ఎంపీపీఎస్ షరీన్ నగర్ పాఠశాలలో అధికారికంగా చేర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీధర్ బాబు, ఏఎంఓ రఫీ, అంగన్‌వాడీ సూపర్వైజర్, ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు, సీఆర్‌ఎంసీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, అకౌంటెంట్, పాల్గొన్నారు.



## దామోదరం సంజీవయ్య 54వ వర్ధంతి

**కర్నూలు అర్బన్, మే 7, ప్రభాతవార్త :** పేద ప్రజల బాంధవుడు, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు అన్నారు. దామోదరం సంజీవయ్య 54వ వర్ధంతి సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ సంజీవయ్య ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షుడిగా సేవలందించినప్పటికీ ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని కొనియాడారు. వృద్ధాప్య పెన్షన్ల అమలు, నిరుపేదలకు భూ పంపిణీ, ఏసీబీ వ్యవస్థ ప్రారంభం ఆయన పాలనలో జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత, షేక్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.



## దామోదరం సంజీవయ్య 54వ వర్ధంతి వేడుకలు

**కర్నూలు అర్బన్, మే 7, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, నిరుపేదల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత దామోదరం సంజీవయ్య 54వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్దపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత రుద్రరాజు, పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు. సంజీవయ్య స్వగ్రామంలో సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ హర్ష కుమార్ మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య సాధారణ కుటుంబంలో జన్మించి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి కూడా ఎలాంటి వ్యక్తిగత ఆస్తులు కూడబెట్టకుండా ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆయన లాంటి మహానేత కర్నూలు జిల్లాలో జన్మించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుద్రరాజు మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య పాలనలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. వృద్ధాప్య పెన్షన్లను, ఆరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి సామాజిక న్యాయానికి పునాది వేశారని తెలిపారు. అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏసీబీ వ్యవస్థను ప్రారంభించిన ఘనత కూడా సంజీవయ్యదేనని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పూర్ణ చంద్రరావును ఘనంగా సన్మానించారు. పూర్ణ చంద్రరావు, మాట్లాడుతూ "సంజీవయ్య ను మించిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి లేరు" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో పెత్తందారుల పాలన కొనసాగుతోందని విమర్శించారు. దామోదరం సంజీవయ్యలాంటి ప్రజానాయకుల వర్ధంతులను కూడా స్వేచ్ఛగా నిర్వహించుకోలేని పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. అనంతరం కులాంధ్రప్రదేశ్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దామోదర రాధాకృష్ణ, రోషన్ అలీ, కాంగ్రెస్ నాయకులు అలీ ఖాన్, నాగమధు, బీసీ నాయకులు శ్రీనివాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో సంజీవయ్యకు ఘన నివాళి

**ఎమ్మిగనూరు టౌన్, మే 7, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దళితుల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారి 54వ వర్ధంతిని గురువారం ఎమ్మిగనూరులోని దామోదరం సంజీవయ్య నగర్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాల మహానాడు పట్టణ అధ్యక్షురాలు అమరావతి మరియు పట్టణ అధ్యక్షుడు సత్య ఆధ్వర్యం వహించారు.సంజీవయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు యం. మధు బాబు మాట్లాడుతూ స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారు సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజాసేవతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని తెలిపారు.దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంజీవయ్య గారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, విద్య, ఉద్యోగాలు, రాజకీయ హక్కుల్లో దళితులకు సముచిత స్థానం కల్పించాలంటే సంజీవయ్య గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కడివెళ్ల ఈరన్న (మహారాజ్), జెట్టప్ప, వెంకటపతి, అగ్రహారం సత్య, వెంకటేష్, హుసేని, విజయ్, జయలక్ష్మి, చిన్న లక్ష్మి, తాయమ్మ, లక్ష్మి, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పుస్తకాలే మనకు మంచి నేస్తాలు

– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిద్యాల, మే 7, ప్రభాతవార్త :** పుస్తకాలే మనకు మంచి నేస్తాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కవ సమయం పుస్తక పఠనానికి వినియోగించినప్పుడే ఉన్నత విద్యావంతులుగా రాణిస్తారన్నారు. "ఏడువారాల నీతికథలు" కథలలో "పిల్లిమెడలోగంట" అనే కథను విద్యార్థులచేత చదివించారు. దాని భావనను గ్రంథాలయఅధకారిణి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఇంగ్లీషలో ఆర్టికల్స్ గురించి ఇంగ్లీషుమాస్టర్ మల్లేశ్వరావు వివరించారు. విద్యార్థుల అనుమానాలను నివృత్తిచేశారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్,స్కిప్పింగ్, ఆటలు ఆడుకొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు.. గడ్డివాము దగ్ధం..!

– రూ.లక్ష ఆస్తినష్టం

**మంత్రాలయం, మే 07, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమయ్యాయి. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన చిన్న మహాదేవ, శేషరెడ్డి అనే ఇద్దరు రైతులు తమ పశువులకు పశుగ్రాసం నిమిత్తం సుమారు నాలుగు కరాల వరిగడ్డిని నిల్వ ఉంచారు. అయితే ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మూడు గడ్డివాములు కాలిపోయాయి. దీంతో రైతులకు సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. అయితే అప్పటికే రైతులకు జరగాల్సిన నష్టం జరిగింది. గడ్డి కాలిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గుర్తింపులేని కళాశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాధికారులు




**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ గుర్తింపు లేకుండా విచ్చలవిడిగా పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కళాశాలలకు విద్యాధికారులు వత్తాసు పలుకుతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు కె రమణ కుమార్ అన్నారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ నగరంలో విచ్చలవిడిగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా రిసోనెన్స్, నానో, వేదాంత్, అలియాన్ వివిధ కళాశాలలు అక్రమంగా అడ్మిషన్లు చేస్తునా న్న పట్టించుకోని పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారులున్నారన్నారు. జిల్లాలో రాష్ట్ర ఇంటర్ విదా ్యమండలి కార్యదర్శి సిఫారసులను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తు జిల్లా విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తు జలగల్లా రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్ఐఓ స్పందించి ప్రభుత్వ గుర్తింపులేకుండా నడుపుతున్న కళాశాలల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదుచేసి ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు వెంకటస్వామి, అస్లాం బాష, శివ, ఉపేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెలకొక గ్రామం-నాలుగు సందర్శనలు..

: లాంఛనంగా ప్రారంభం..



**కోసిగి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక నెల- ఒక గ్రామం- నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని కోసిగిలో తహశీల్దార్ వేణుగోపాల్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమం కింద మొత్తం నాలుగు దఫాలుగా గ్రామాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.. ఇందులో భాగంగా మండల పరిధిలోని దేవరబెట్ట గ్రామాన్ని ఎంపిక చేసుకున్నారు.. మొదటి సందర్శన గురువారం జరిగిందని, ఇక రెండో సందర్శన మే 14న, మూడో సందర్శన మే 21న, నాలుగో సందర్శన మే 28న నిర్వహించబడుతుందని తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.. మొదటి సందర్శనలో గ్రామ ప్రజలనుంచి వినతి పత్రాలు స్వీకరించినట్లు, భూములవివరాల సూచికలు,ప్రభుత్వ భూముల పరిశీలన, సరళ సమస్యల పరిష్కారం, వినతులు, పిజీఆర్ఎస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు..ఇక రెండవ సందర్శనలో సమర్పించిన వినతులపై స్థల పరిశీలన, రికార్డుల తనిఖీలు, విచారణలు నిర్వహించి అభ్యర్థులకు పురోగతి వివరాలను తెలియజేస్తామని చెప్పారు.. మూడవ సందర్శనలో పెండింగ్‌లో ఉన్న వినతులకు పరిష్కారం చూపించి, అవసరమైన మ్యూటేషన్, ఆర్ఓఆర్ సవరణలు వంటి ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.. నాలుగవ సందర్శనలో గ్రామసభ నిర్వహించి పరిష్కారించిన వినతుల వివరాలను వెల్లడించి పూర్తి నివేదికను ప్రజల ముందు ఉంచుతామన్నారు.. గ్రామంలో భూ వివాదాలు, ఆర్ఓఆర్ సవరణలు, వెబ్‌ల్యాండ్ సమస్యలు, సరిహద్దుల తగాదాలు, దారి సమస్యలు వంటి రెవెన్యూ సంబందిత అంశాలపై వినతి పత్రాలు స్వీకరించబడుతాయని తహశీల్దార్ స్పష్టం చేసారు..కావున దేవరబెట్ట గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కారించుకోవాలని కోరారు.. గ్రామస్థాయి లోనే సమస్యలను త్వరితగతిన పరిఇష్కారం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీరాములు, మండల సర్వేయర్ శ్రీనివాసులు, రీసర్వే డిప్యూటి దేవానంద్, విఆర్‌వోలు మారెన్న, బాలస్వామి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

## మానవత్వానికిప్రతీక గోళ్ల రాజేష్



**నంద్యాల, మే 7, ప్రభాతవార్తప్రతినిది :** నంద్యాల పట్టణములో గడచిన సంవత్సర కాలంనుండి అర్థిక సహకారాలు సేవా సహాయ సహకారాలు వైద్యసేవ సహకారాలు ఇలా ఎన్నో రకాల సేవా సహకారాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గోళ్ల రాజేస్ మాన వత్వాన్ని నిలువెత్తు సాక్షమని నూరుభాష అన్నారు. గురువారము మద్యహ్నాము గోళ్లరాజేస్ పేదలకోసం మరో పథకమును ప్రారంబించారు. నిత్యఅన్నదానము కాక మొబైల్ క్యాంటిన్ నూతనంగా ప్రారంబించారని చెప్పారు. నంద్యాల నియోజక వర్గంలో గోళ్ల రాజేష్ అద్వర్యంలో నియోజక వర్గం ప్రజల కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తు వాటిన్నిటిని ఎక్కడా అపకుండా ప్రతి కార్యక్రమాలన్నింటిని విజయఫదంలో నడిపిస్తు ప్రజల చేత అదరణ పొందుతున్నారు. ఎవరు కూడా అర్థాకళితో ఉండరాదని



ప్రతి ఒక్కరు కడుపునిండా తినాలి అని సదుద్దేశ్యంతో ఒక రూపాయకే రుచికరమైన పుల్కా, కర్రీ కలర్‌రైస పప్పు, రుచికరమైన భోజనము కౌంటరును పట్టణంలో ఏర్పాటు చేసి గడిచిన 8 నెలల నుండి నిరంతరాయంగా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజలందరి హృదాయాల్లో చేరగని ముద్ర వేసుకూంటున్నారు మరింత మంది భోజనము చేయాలని లక్ష్యంతో మోబైల్‌క్యాంటిన్ ఏర్పాటు చేశామన్నారు. దీని ముఖ్యఉద్దేశ్యము ప్రదాన కూడళ్లల్లో ఈ మోబైల్ క్యాంటిన్ ద్వార వీలైనంత ఎక్కువ మందికి రుచికరమైన అతి తక్కువధరకే అహారాన్ని అందించాలని ప్రదానలక్ష్యగా రూపొందించారని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని వ్యక్తిగత సలహాదారు నూరుభాష చెప్పారు.

## ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి



**నందికొట్కూరు,మే 7,ప్రభాతవార్త:** ఉపాధి పథకం కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలోని చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతు గత సంవత్సరం రెండు వారాల నుండి బిల్లులు రావడంలేదని, చేసిన కూలీ డబ్బులు రాకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని కూలీలు అవేదన వ్యక్తం చేశారు. ప్రతి వారం చేసిన కూలీలకు బిల్లులు ఇవ్వాలని చట్టంలో ఉన్న పట్టించుకోవడంలేదన్నారు. ఉపాధి హామీలు పనులు జరిగే ప్రాంతంలో కనీస వసతులు కల్పించడంలేదని దీంతో కూలీలు వడదెబ్బకు గరి అవుతున్నారని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. కూలీల సమస్యలు పరిష్కారించక పోతే దశలవారిగా ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 19 మందికి ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లు

**పత్తికొండ,మే 7,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 19 మందికి కంటి ఆపరేషన్లు చేసి వారికి సలహాలు సూచనలు చేసినట్లు నిర్వాహకులు అరులు తెలిపారు. వారు మాట్లాడుతు బెంగుళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్, చెన్నై శంకర నేత్రాల యాసుపత్రి సహాకారంతో అత్యాధునిక పరికరాలతో ఎనిమిది రోజుల నుండి కంటి వైద్య పరీక్షలు మరియు నాలుగు రోజుల నుండి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నమని వారు తెలిపారు. కంటి చికిత్సల కోసం వచ్చిన వారికి ఎస్బీఐ ఛీఫ్ మేనేజర్ జానకిరామయ్య అన్నదానం ఏర్పాటు చేయగా తుగ్గలి మాజీ ఎంపిపి గురుస్వామి మజ్జిగ పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఆపరేషన్లు చేయడం హర్షణీయమన్నారు. దాదాపు 75 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు యువ స్పందన సొసైటి సభ్యులు తెలిపారు. పూర్వ విద్యార్థి వీరేశప్ప, యువ స్పందన సొసైటి అధ్యక్ష ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు మధు, రమేష్, గిరి, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుప్రతి సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనను క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు పరిశీలించాలి



**జూపాడుబంగ్లా,మే 7,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో జనగణన..2027లో భాగంగా మొదటి విడత ఇండ్ల జనగణన.ఇండ్ల నమోదు ..2026 సర్వే సందర్భంగా మండలంలోని సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎల్‌బీ(బ్లాక్‌లు)వారిగా మరియు ఎన్యూమరేటర్ల వద్దకు సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలించి అవసరమైన సూచనలు అందించాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్ మరియు ఎంపిడిఓ గోపికృష్ణ సూచించారు. అలాగే ఎన్యూమరేటర్ల దాట్వారా అందిన ప్రతి ఇంటి వివరాలను 33 కాలమ్‌స్‌లో జాగ్రత్తగా పరిశీలించి సింక్ చేయాలని, సేకరించిన డేటా నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని ఏ.ఎస్.ఓ. హనుమంతు సూపర్‌వైజర్లకు తెలిపారు. సమావేశం అనంతరం సూపర్‌వైజర్లకు కిట్లను అందజేశారు. టిడీలు సత్యదీప్, నాగన్న పాల్గొన్నారు.

## రేగడగూడూరు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం

**వెలుగోడు,మే 7,ప్రభాతవార్త:** రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనల కార్యక్రమంలో భాగంగా గురువారం రేగడగూడూరు గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాసగౌడ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు పొలాలకు సంభందించి సర్వేకు 20 అర్జీలను రైతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూదన్‌రెడ్డి, మండల సర్వేయర్ ఉపేంద్ర, ఆర్.ఐ.వెంకటరామిరెడ్డి, గ్రామ కార్యదర్శి సుంకన్న, వీఆర్వో శివుడు, అంబాల మహేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## దర్తి మాత బచావో అభియాన్



**వెలుగోడు,మే 7,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెలుగోలు ఆర్.ఎస్.కె.కేంద్రంలో ఎరువులు వాడకం, భూసార పరీక్షల అధారంగా చేయాలని రైతులకు మండల వ్యవసాయశాఖ అధికారి శ్వేత సూచించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు అధిక యూరియా డిఏపి వాడకం వలన నేల స్వభావం మారుతుందని దాని వలన అన్ని పోషకాలు మొక్కలకు అందవని ఆమె రైతులకు వివరించారు. అలాగే పచ్చిరొట్టే పేర్లైనా చీలికలుపెళ్ళి పెసర జనుము మరియు పిఎండిఎస్ కిట్స్‌వాడకం వలన భూమి స్వభావం మారుతుందని తెలిపారు. అలాగే అడుగు మందులు తగ్గించి నానో యూరియా మరియు నానో డిఏపి వాడకం వలన అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల ప్రతిష్టను జాతీయ స్థాయికి చాటిన వజ్రాల వెంకట నాగిరెడ్డి

**నందికొట్కూరు,మే 7,ప్రభాతవార్త:** న్యూఢిల్లీ వేదిక తెలుగు రాష్ట్రాల ప్రతిష్టను జాతీయ స్థాయికి చాటిన వ్యక్తి వజ్రాల వెంకట నాగిరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త నంద్యాల జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుజ్జుల గౌరీశ్వరనాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు న్యూఢిల్లీలో ఘనంగానిర్వహించిన ఆగ్రో ఇన్‌ఫుట్ డీలర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి సదరన్ స్టేట్స్(ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,కర్ణాటక,కేరళ)ఇన్‌చార్జ్ మరియు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం, అగ్రో ఇన్‌ఫుట్ డీలర్ల హక్కుల పరిరక్షణ కోసం వజ్రాల వెంకటరెడ్డి ఎన్నో సంవత్స రాలుగా అంకిత భావంతో పని చేసు ఓతన్నారని, ఆయన సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయి గౌరవం అభించిందన్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో అసోసియేషన్ బలోపేతానికి రైతు..డీలరు సమన్వయానికి, వ్యవసాయ రంగ పురోగతికి వారి నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆయన అక్షాంచించారు.

## జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసిన రైతులు

**పత్తికొండ,మే 7,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని హోసూరు గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కౌరాన్ గ్రామస్తులు తమ సమస్యలపై రైతులు వినతి వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతు మీ సమస్యలను కిందిస్థాయి అధికారులకు తెలియజేయాలని, గ్రామంలోని వివిధ సమస్యలను పరిష్కారించే దిశగా ప్రభుత్వం చేపట్టినటువంటి విలేజ్ ప్రోగ్రాం సమస్యల పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. వీఆర్వోలు అవినీతికి పాల్పడి ఇష్టానుసారంగా రైతుల భూముల సమస్యలు పరిష్కారించకుండా కుటుంబాల మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని రైతులు జేసికి వివరించారు.

## ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు



**జూపాడుబంగ్లా, మే 7,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఒకగ్రామంను భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని మండల అధికారులు బృందంగా గ్రామాన్ని నెలలో 4 సార్లు సందర్శించి మొదటి వారం సమస్యలకు సంభందించి ఆర్జీలను స్వీకరించడం , రెండవ వారం సమస్యలను పరిశృలించి మూడవ వారం సమస్యను పరిష్కారం చేసి ఉత్తర్వులు ఇవ్వడం, 4వ వారం గ్రామ సభ నిర్వహించి పరిష్కారం చూపిన వివరాలునోటీస్ బోర్డులో ప్రదర్శన చేసి అర్జిదారులసమక్షంలో చదివి వినిపంచడం చేయాలని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మండ్లెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోపీకృష్ణ, రీసర్వే డీటి జి.నాగన్న, ఏఇ బషీర్, మండల సర్వేయర్ షాద్‌మన్ అతీఫ్, ఆర్.ఐ.మౌలబాష, విఆర్వో కలిముల్ల, ఎండోమెంట్ అధికారులు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

## రైతుల గోడు పట్టించుకోని కూటమి ప్రభుత్వం



**నంద్యాలమున్సుపాల్టి, మే 7, ప్రభాతవార్త :** రైతుల మద్దత్తు ధర ఎక్కడ అంటు వైసిపిచమార్కెట్ యార్డునందు బారీ దర్నా చేపట్టింది,గురువారము నంద్యాల మార్కెట్ యార్డు నందుకు ఎమ్మెల్సీ ఇసాకుబాషా, రాష్ట్ర సిఈసి సభ్యుడు పిపినాటగిరెడ్డి సారద్యములో మార్కెట్ యార్డునందు దర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప రైతుల గోడు పట్టించుకోలేదని ఆరోపించారు. ముఖ్యంగా రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధర లేదని దీనితో రైతులు అందోళన చెందుతున్నారని చెప్పారు.

## ఉపాధి కార్యాలయానికి తాళాలు వేయడం సరికాదు

**దేవనకొండ, మే 07, ప్రభాతవార్త;** దేవనకొండ ఉపాధి కార్యాలయానికి టీడీపీ నాయకులు తాళాలు వేయడం సరికాదని,టీడీపీ నాయకుల అరాచకాలపై పోరాడుతామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. గురువారం ఉపాధి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఐరన్‌బండ బి.సెంటర్, మాచాపురం, నెల్లిబండ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని అధికారులపై ఒత్తిళ్లు గురిచేస్తూ టీడీపీ నాయకులు వేధింపులకు గురి చేయడం సరైనది కాదన్నారు. కార్యాలయానికి తాళాలు వేయడంతో ఉపాధి సిబ్బంది గైర్హాజరుకావడం జరిగిందని, ఇలాంటి చర్యలకు పాల్పడడం టీడీపీ నాయకులకు సిగ్గుచేటన్నారు. నియోజకవర్గపరంగా అన్ని మండలాల వైసీపీ మద్దతుదారులకు తాము అండగా ఉంటామని తెలిపారు. బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని పోరాటానికి కూడా సిద్ధమని హెచ్చరించారు. మండల జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, ఎర్రగోటి అంజి, చంద్రన్న పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరిస్తాం



**హొళగుంద, మే 07, ప్రభాతవార్త;** గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ విజయలలిత పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిన్నహ్యాట గ్రామంలో వన్ మర్- వన్ విలేజ్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ విజయలలిత, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, హౌసింగ్ ఏఈ గోపీనాథ్‌వర్మ, ప్రజాప్రతి నిధులు సంయుక్తంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించ డమే తమ లక్ష్యమన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు. వీఆర్వో ప్రహ్లద, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పొందండి



**హొళగుంద, మే 07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని రైతు సేవా కేంద్రంలో కూటమి పార్టీ నాయకులు రైతులకు రాయితీపై అందజేయనున్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల అమలు విధానం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియపై మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఆనంద్ లోకాదళ్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై అందిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు యంత్రాల యూనిట్ ధరలో 50 శాతం వరకు రాయితీ, ఇతర రైతులకు 40 శాతం వరకు రాయితీ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, నాయకులు గని సిద్దప్ప, బసవరాజు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులు



**మంత్రాలయం, మే 07, ప్రభాతవార్త;** మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల ఏప్రిల్ 28, 29, 30, మే 1వ తేదీల్లో ఇండియా పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నారు. డెడ్ లిఫ్ట్ విభాగంలో చిన్న నాగయ్య (పదో తరగతి) అనే విద్యార్థి 120 కేజీల బరువును ఎత్తి గోల్డ్ మెడల్ సాధించాడు. ఎం.వినయ్ (పదో తరగతి విద్యార్థి) 66 కేజీల డెడ్ లిఫ్ట్ విభాగంలో 140 కేజీల బరువు ఎత్తి జాతీయస్థాయిలో కాంస్య పతకాన్ని, వై.నరసింహ అనే (9వ తరగతి) విద్యార్థి బెంచ్‌ప్రెస్, స్క్వాట్, డెడ్‌లిఫ్ట్ 53 కేజీల విభాగంగా 160 కేజీల బరువు ఎత్తి జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్‌ను సాధించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొనడమేగాకుండా మొదటి, రెండు, మూడు స్థానాలు కైవశం చేసుకోవడం చాలా గొప్ప విషయమని పాఠశాల హెచ్‌ఎం విటోభరావు తెలిపారు. మాకు సహకరించిన దాతలకు, మీడియా మిత్రులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులను అభినందించారు. శివశంకర్, రవీంద్ర, నరసింహారాజు పాల్గొన్నారు.

## రాజస్థాన్ రాష్ట్రంలో మెరిసిన మంత్రాలయం యువశక్తి



**మంత్రాలయం, మే 07, ప్రభాతవార్త;** ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను గురువారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి సోదరులు సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి స్థానిక కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో నిర్వహిం చిన ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన యువ క్రీడాకారులు ప్రతిభ చాటారు. మంత్రాలయం పట్టణానికి చెందిన చిన్న నాగయ్య గోల్డ్ మెడల్ సాధించగా, వినయ్ బ్రాంజ్ మెడల్, నరసింహులు సిల్వర్ మెడల్ అందుకుని నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. కష్టపడి సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. మంత్రాలయం యువతకు ఇవే ఆదర్శాలు అని అభినందించారు. భవిష్యత్‌లో కూడా క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తాం

**మంత్రాలయం, మే 07, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని తహసీల్దార్ రమాదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి భూముల సమస్యల పరిష్కారానికి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో 680 మంది రైతులకు చెందిన సుమారు 1714 ఎకరాల భూములను రీ సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ రైతులకు త్వరలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. ఎంపీడీఓ నూర్జహాన్, మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో వన్నూరుస్వామి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 11నుండి క్రికెట్ పోటీలు ప్రారంభం

**నంద్యాలటౌన్, మే 7, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంఎంలోని ఎస్పిజీగ్రౌండు నందు పిడతల సుదాకరు అద్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు చెప్పారు. పోటీల్లో పాల్గొను వారు రూ 1000ఎంట్రీ ఫీజు అడ్వాన్స్ అమౌంటు 500బాల్ ఫీజు 100 ఉంటుందని వీటిని చెల్లించాలన్నారు. పోటీలోని పాల్గొని విజయం సాదించిన టీమ్‌కు మొదటి బహుమతి రూ 50000, (పిడతల సుదాకరు) రెండవ బహుమతిగా రూ 30000గుండి ప్రేమ్,అవుకు సంపల్ ఎరుకల నాగేంద్రలు అందించనున్నారు. మూడవ బహుమతిరూ 20000 స్కైనెట్ సాయిజయంత్ అందిస్తున్నారు. కావున పోటీల్లో పాల్గొను వారు వివరాలకు 9063598528,9581348663,8639926478 నెంబర్లకు పోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

## భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్



**కోవెలకుంట్ల మే 7, ప్రభాతవార్త :** రైతులకు సంబందించిన దీర్ఘకాలంగా ఉన్న భూసమస్యల శాశ్వత పరిష్కారము కోసమే వన్‌మంత్ వన్ విలేజ్ ఫోరం విజిట్ కార్యక్రమము చేపట్టామని తహశీలుదారు పవన్‌కుమారురెడ్డి అన్నారు. కలెక్టకు అదేశాల మేరకు కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో తహశీలుదరాఉ పవన్‌కుమారురెడ్డి రైతులతో సమావేషము నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుపుకున్నారు. సమస్యలతో మీరు మా దగ్గరకు రావడము కంటే మేము నాల్గు వారాల పాటు మీ గ్రామానిక వచ్చి మీ సమస్యలు తెలుసుకుని పరిస్కరిస్తామని చెప్పారు. మండల స్థాయి అధికారులుపాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంఈఓ

**పగిడ్యాల, మే 7, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి కొత్త ముచ్చుమర్రి, ఎల్లాల, గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను గురువారం మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి సందర్శించారు. "బడి పిలుస్తోంది " కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థుల నమోదు వివరాలను పరిశీలించారు. ఐదేళ్లు నిండిన విద్యార్థులను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ అంగన్వాడీ కార్యకర్తలకు ఎంఈఓ సూచించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు. **10వ తరగతిపరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక శిక్షణా తరగతులు :** 2025-26 సంవత్స రానికిగాను నిర్వహించిన 10వతరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు పగిడ్యాల మండల పాత ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా తరగతులు ఇస్తున్నారు. ఈ శిక్షణా తరగతులను మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి



**దేవనకొండ, మే 7, ప్రభాతవార్త;** సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పత్తికొండ డీఎల్‌డీఓ శివశంకర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని కప్పట్రాళ్ల, ఐరన్‌బండ గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లోని సిబ్బంది హాజరును పరిశీలించారు. డీఎల్‌డీఓ శివశంకర్ మాట్లాడుతూ సచివాలయాలకు వివిధ పనుల నిమిత్తం ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీ ద్వారా పరిష్కారం గాని సమస్యలను తమదృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే స్వచ్ఛ రథం కార్యక్రమం గురించి వివరించారు. ఈయన వెంట ఎంపీడీఓ జ్యోతి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## డీజేలకు అనుమతి లేదు :ఎస్ఐ ఈశ్వరరావు



**హాలహర్వి, మే 07, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో డీజేల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. డీజేల వినియోగం వల్ల వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీజేల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా డీజేలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజేల వినియోగం వల్ల గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలుగుతుందని ఆయన తెలిపారు.

## మన్యం వీరుల సేవలు దేశానికి ఆదర్శం



**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్తః** భారత స్వాతంత్ర్య వీరులు రవీంద్రనాథ్ ఠాగూర్, అల్లూరి సీతారామరాజులు భారతదేశ స్వాతంత్ర్య సమరంలో వారు చూపిన చొరవ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. గురువారం రవీంద్రనాథ్ టాగూర్ జయంతి, అల్లూరు సీతారామరాజు వర్ధంతిని జిల్లా కేంద్ర గ్రంధాలయ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని వారి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన తరగతులను జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర సందర్శించి అక్కడి విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ద కలిగి జ్ఞానం పొందుతూ ఉన్నత దశలోకి రావాలని తెలియజేస్తు వారందరు ఈకార్యక్రమాల చివరిరోజు వరకు పాల్గొనాలని చదవడం, రాయడం అలవాటు చేసుకొని అభివృద్ధి ఫలాలు పొందాలని తెలిపారు. రిసోర్స్‌పర్సన్ యాగంటిశ్వరప్ప, మాలిక్ బాష, లైబ్రరీ పాఠకుడు గణితం నేర్పించుచూ ఇంగ్లీషు పుస్తకాలు చదివించారు. గ్రంధాలయ సిబ్బంది వి పెద్దక్క, వజ్రాల గోవిందరెడ్డి, యస్ బాష, రిసోర్స్‌పర్సన్ ఈశ్వరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల్లో గెలుపొందిన ఉద్దుత్‌నగర్ వృషభాలు



**కొలిమిగుండ్ల, మే 7, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోన జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన సీనియర్ క్యాటగిరి బండలాగుడు పోటీలను మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి ప్రారంభిచారు. గెలుపొందిన వృషభాలు ఉద్దుత్‌నగర్‌కు చెందిన సురేందర్‌రెడ్డి వృషభాలు 3,251 అడుగులు లాగి లక్షరూపాయల బహుమతి గెలుచుకున్నాయి. విజయవాడకు చెందిన రాజాచౌదరికి చెందిన వృషభాలు 2,956 అడుగులు లాగి రెండవ బహుమతిగా రూ.80 వేలు స్వాధీనం చేసుకున్నారు. మర్దల చంద్ర ఓబుల్‌రెడ్డి వృషభాలు 2868 అడుగులు మూడవ బహుమతి రూ.60 వేలు గెలుచుకున్నారు. రోలిమెదం అలగనూరు నంద్యాల 2500 అడుగులు లాగి నాల్గవ బహుమతిగా రూ.40 వేలు గెలుచుకున్నాయి. రామాంజనేయులు వృషభాలు 2250 అడుగుల లాగి రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. గుంప్రమాన్‌దిన్నెకు చెందిన రాంభూపాల్‌రెడ్డి వృషభాలు 2058 అడుగులు లాగి రూ.20 వేలు గెలుచుకున్నారు. బిఆర్‌పల్లె గోపాల్‌యాదవ్ వృషభాలు 1500 అడుగులు లాగి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నాయి. మిగిలిన రెండు జతల వృషభాలకు కన్సోలేషన్ బహుమతుల కింద జతకు రూ.6 వేలు అందజేశారు. పోటీలను వీక్షించడానికి వచ్చిన వారికి రాంకో సిమెంట్ సమాజసేవలో భాగంగా ప్రేక్షకులకు, రైతులకు,ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం చేసిన రాంకో యజమాన్యానికి కొలిమిగుండ్ల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు రోజులు అన్నదానం నిర్వహించడం సామాన్యం కాదని పలువురు భావిస్తు రాంకో వారు చేసిన అన్నదాన కార్యక్రమానికి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నిబంధనలు పాటించని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, మే 7, ప్రభాతవార్తః** ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తు ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తున్న టీచర్లకు సెలవు దినాల్లో కూడ అడ్మిషన్లు చేపించాలంటూ ఒత్తిడి తీసుకురావడం చాల బాధకరం. ఇలా నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి లతీఫ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమ్మర్ హాలిడేస్ అన్ని పాఠశాలలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వచ్చే అకాడమిక్ ఇయర్‌కు అడ్మిషన్లు మందస్తుగా నిర్వహించడం చాల దురా గ్గర్మైన పరిస్థితి అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు ఇలాంటి విద్యాసంస్థలను తనిఖీచేసి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున అందోళన కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించేవిధంగా అధికారులు కృషిచేయాలి



**కొత్తపల్లి, మే 7, ప్రభాతవార్తః** ప్రజా సమస్యలను పరిష్కరించేవిధంగా అధికారులు కృషిచేయాలని తహశీలా ్దర్ ఉమా రాణిణ సూచించారు. ఆమె గురువారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించేవిధంగా కృషిచేయాలన్నారు. వారి శాఖలకు సంబంధించిన ఆర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగ త్వరితగతిన పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు నెలలో గ్రామాన్ని ఎంచుకొని గ్రామ సభ నిర్వహించామనా ్నరు. ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటిసి శివన్న, డిప్యూటి ఎంపీడివో సుబ్బారావు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి : డీఎస్పీ వెంకటరామయ్య



**దేవనకొండ, మే 07, ప్రభావతార్త:**
మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, వారి భద్రత మనందరి బాధ్యత అని, మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య పేర్కొన్నారు. మహిళల రక్షణ, బాల్యవివాహాల నిర్మూలనపై గురువారం సొసైటీ ఫంక్షన్ హాల్‌లో అవగాహన కార్యక్రమాన్ని సీఐ వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షన కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుంటేనే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళలు పోక్సో చట్టం, బాల్యవివాహాల చట్టం, నిర్భయ చట్టాల గురించి వివరించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసుశాఖ గట్టి చర్యలు చేపట్టిందన్నారు. పోలీసు స్టేషన్‌కు రాకుండా మహిళల రక్షణ కవచం వంటి శక్తి యాప్ ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియోగించు కోవాలన్నారు. మహిళలపై జరుగుతున్న వేధింపులపై ఎలాంటి భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర సాయం కోసం డయల్ 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, శాంతికుమార్, మల్లికార్జునగౌడ్, ఆకుల వీరేష్, గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, ఆశావర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# బడి పిలుస్తుంది కార్యక్రమంతో పిల్లల చేరికలకు ఊతం

**: జిల్లా విద్యాశాఖాధికారి**



**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్త:**
బడిఈడు పిల్లలను బడిలో తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని ఐదు సంవత్సరాలు పూర్తిచేసిన ప్రతి బాలబాలికలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ సుధాకర్ అన్నారు. గురువారం శరీఫ్‌నగర్ ప్రాంతంలో ర్యాలీతో పాలు ఇంటింటా ప్రచార కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పాల్గొన్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి అర్హతల చిన్నారులను ఒకటవ తరగతిలో చేర్పించడం జరగాలన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈకార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి పిల్లల చేరికలను ప్రోత్సహించారు. ఈకార్య క్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎం శ్రీనివాసులు, వనజ కుమారి, అకడమిక్ మానిటరింగ్ అఫీసర్ డా.రఫీ, కమ్యూనిటి మొబైల్ చేసిన అఫీసర్ డా.వై ధనరాజు, ఐసీడీఎస్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు పంపిణీ

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**



**ఆదోని మే 7 ప్రభాతవార్త.**
దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత మోటరైజ్ ట్రై సైకిళ్లను ఆదోని ఎమ్మెల్యే డా .పార్థసారధి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా, వారికి స్వతంత్ర జీవనాన్ని కల్పించేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందనీ తెలిపారు. లక్ష విలువైన మోటరైజ్డ్ ట్రై సైకిళ్లను ప్రభుత్వం పంపిణీ చేయాడము వలన ఎంతోమంది దివ్యాంగులకు ఉపయోగపడుతుందని తెలిపారు. త్వరలో మరిన్నీ మోటార్ సైకిల్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెప్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## భోగేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్ మే 7 ప్రభాతవార్త :**
డోన్ మండలం గుమ్మకొండ గ్రామ మాజీ సర్పంచ్ భోగేశ్వర్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం మృతుని భోగేశ్వర రెడ్డి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు అనివార్య కారణాలవల్ల అంతక్రియలకు హాజరు కాలేదని తెలిపారు కోట్ల కుటుంబం అత్యంత ఆప్తుడుగా ఉన్న భోగేశ్వ రెడ్డి నీ కోల్పోవడం బాధాకరమన్నారు అలాగే భోగేశ్వర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తూ నట్లు తెలిపారు

## కర్నూలులో పాఠశాల బస్సుల తనిఖీలు



**కర్నూలు హాస్పిటల్ మే 7 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. శాంతకుమారి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 38 విద్యాసంస్థల్లో 168 బస్సులను తనిఖీ చేయగా, 61 బస్సులకు భద్రతా లోపాలపై నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, స్పీడ్ గవర్నర్లు, హ్యాండ్ బ్రేక్, సిగ్నళ్ల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అన్ని పాఠశాలలు తమ బస్సులను మే 15లోపు పూర్తిగా సరిచేసి ఫిట్నెస్ సర్టిఫికేట్లు పొందాలని అధికారులు ఆదేశించారు. గడువు తర్వాత లోపాలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గిరిజన చెంచు గర్భిణీ మహిళలకు ఉచిత వైద్య శిబిరము



**ఆత్మకూరు, మే 7 ప్రభాతవార్త :**
ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రాయుడు పట్టణంలో ప్రభుత్వ సామాజిక వైద్య కేంద్రంలో గురువారము గిరిజన గర్భిణీ మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని డాక్టర్ రాయుడు ప్రభుత్వ వైద్యశాలలో గురువారం నిర్వహించారు. ఈ శిబిరానికి ఆత్మకూరు ప్రాంతంలో నివసించే చెంచు గిరిజన గర్భిణీ మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రాయుడు మాట్లాడుతూ గర్భిణీ మహిళలు గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. తల్లి శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం, ఐరన్ మరియు కాల్షియం మాత్రలను వైద్యుల సూచనల మేరకు వినియోగించడం అవసరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది గర్భిణీ మహిళలు రక్తపోటు, హీమోగ్లోబిన్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమములో హెడ్ నర్స్ చెంచులక్ష్మి స్టాఫ్ నర్స్ గీత కుమారి ఎస్ ఎస్ కే మేనేజర్ ఇస్మాయిల్ జబివుల్ల ఆర్ డి టి స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యల్లమ్మ దేవాలయ అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే, మాండ్ర

**– యల్లమ్మ దేవాలయ చైర్మన్‌గా కె మోహన్‌గౌడ్**



**పాములపాడు, మే 7, ప్రభాతవార్త:**
పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో శ్రీ యల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కె మోహన్‌గౌడ్ ప్రమాణస్వీకార మహోత్సవానికి నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు హాజరయ్యారు. ముందుగా కమిటీ సభ్యులు సుకన్య, దేవమ్మ, సులోచనమ్మ, సరోజమ్మ, రాఘవశర్మ, వెంకటేశ్వర్లు, మోహన్ గౌడ్, లెనిన్ బాబు, సావిత్రమ్మలతో ఈవో లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. కమిటీ సభ్యులు మోహన్‌గౌడ్‌ను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య మోహన్‌గౌడ్‌కు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వేంపెంట గ్రామంలో టీడీపీ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాల నుండి రామన్నగౌడ్ చురుగ్గా పాల్గొనేవారని ఆయన మరణించిన తరువాత ఆయన సేవలను గుర్తించి ఆతని తనయుడు మోహన్‌గౌడ్‌కు యల్లమ్మ దేవాలయ చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయం కూడ త్వరిగతిన పూర్తిచేసి ప్రారంభించుకోవాలన్నారు. గ్రామంలో దేవాలయాలు వాటి అభివృద్ధి కొరకు పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు ముందుకు కలిసిరావాలని కోరారు. అన్నిపార్టీల నాయకులు కలిసి రావాలన్నారు. ఆలయాలు అభివృద్ధి చెందినప్పుడు గ్రామం సుభిక్షంగా ఉంటుందని టీడీపీ ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవచూపడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్‌లు జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, గోవిందు, రామాలయ చైర్మన్ రామసుబ్బమ్మ, మాజీ సర్పంచ్ మాణిక్యమ్మ, వివిధ గ్రామాల నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయిని మధుసూధన్‌రావు, నాయిని కృష్ణయ , ఆర్ సురేష్, శివశంకర్ స్వామి, కరీం బాషా, రామచౌదరి, నాగేశ్వర్‌రావు, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలమల్లేశ్వర్‌రెడ్డి, ఆదిరెడ్డి, మనోహర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# భీరవోలులో మహిళ హత్య కేసు చేదించిన పోలీసులు

**: భార్యను హత్య చేసి బావిలో పడేసిన భర్త**
**: మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు సహోదరులు**
**: ముగ్గురు నిందితులు అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**



**బనగానపల్లె, మే 7 ప్రభాతవార్త :**
మండలంలోని భీరవోలు గ్రామంలో సంచలనం సృష్టించిన మహిళ మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. భార్య ఆదిలక్ష్మిని హత్య చేసి మృతదేహాన్ని బావిలో పడేసిన భర్త వెంకటస్వామితో పాటు, మృతదేహాన్ని పూడ్చిపెట్టడంలో సహకరించిన అతని సోదరులు వెంకటరమణ, శ్రీనివాసులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని రూరల్ సీఐ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. భీరవోలు గ్రామానికి చెందిన వెంకటస్వామి తన భార్య ఆదిలక్ష్మి తరచూ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతోందనే అనుమానంతో ఆమెను ద్విచక్ర వాహనంపై "ఊరికి వెళ్దాం" అంటూ తీసుకెళ్లాడు. అనంతరం భీరవోలు జీఎన్‌ఎస్‌ఎస్ కాలువ సమీపంలో ఆమెపై దాడి చేసి దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. హత్య అనంతరం మృతదేహానికి రాళ్లు కట్టి సమీపంలోని బావిలో పడేశాడు. అయితే రెండు రోజుల తర్వాత బావి వద్దకు వెళ్లి చూడగా మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. దీంతో తన సోదరులు వెంకటరమణ, శ్రీనివాసుల సహాయంతో శవాన్ని బయటకు తీసి, సమీపంలోని కాలువ ప్రాంతంలో ఎవరికీ అనుమానం రాకుండా భూమిలో పూడ్చిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నెల 2వ తేదీన ఆదిలక్ష్మి కనిపించడం లేదని ఆమె తల్లి రాజోలి సుబ్బలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భార్యపై అనుమానంతో వెంకటస్వామి హత్య చేసినట్లు బయటపడింది. పోలీసులు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టగా, పోలీసులకు చిక్కిపోతామనే భయంతో వెంకటస్వామి, వెంకటరమణ, శ్రీనివాసులు ముగ్గురు పోలీసులకు లొంగిపోయారు. హత్యకు ఉపయోగించిన మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో ముగ్గురినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్ఐ భూపాలుడు హెడ్ కానిస్టేబుల్ గంగన్న మరియు పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు రాజశేఖర్ మదన గోపాల్ చెన్నయ్య లు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు పట్టణ సీఐగా కంబగిరి రాముడు



**ఎమ్మిగనూరు టౌన్,మే 7,ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణ నూతన సీఐగా కంబగిరి రాముడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణ ఎస్ఐ లు మధుసూదన్ రెడ్డి,ఎర్రన్నలు మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.నూతన సిఐ కంబగిరి రాముడు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలు పోలీస్ స్టేషన్‌కు భయపడకుండా తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని కోరారు. ప్రజల సమస్యలను క్షణాల్లో పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, యువతలో చట్టాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో రాజీపడబోమని, మహిళలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. ముఖ్యంగా పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు అదనపు సిబ్బందిని వినియోగిస్తామని వెల్లడించారు. హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్ల బారిన పడకుండా పోలీస్ శాఖ తరఫున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎమ్మిగనూరును ప్రశాంత పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని నూతన సీఐ కంబగిరి రాముడు పేర్కొన్నారు.

# మున్సిపాల్టిలో వాటరు కుళాయి కలనెక్షన్‌లో అంతా గోల్‌మాల్..?

**: అన్‌లైన్‌పై భారీ గోల్ మాల్ రూ3కోట్లు?**



**నంద్యాల ,మే ,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల మున్సుపాల్టిలోని వాటర్ కనెక్షన్‌లో కుళాయిలు అమర్చడము బారీ గోల్‌మాల్ గోవిందా జరిగానట్లు గుస గుసల వినిపిస్తున్నాయి. ఒక ప్రభుత్వం ఉద్యోగి బదలీ కావడముతో అ గోల్ మాల్ కూపి బయటపడినట్లు తెలుపస్తోంది.ఇక్కడ పని చేస్తున్న కింద స్థాయి అదికారులు కోట్లు ప్రభుత్వానికి ఎగనామం పెడుతున్నారనే అరోపనలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ 3కోట్లు కింద స్థాయి అదికారులు జోబులోలకి వెళ్లాయనే అరోపనలు వినస్తోన్నాయిఅక్కడ అదికారులు అడిందే అటపాడిందే పాట ఈఅక్రమకమర్షియల్ కులాయి కనెక్షన్‌లు నేటికి ఉన్నాయని తెలుస్తోంది. ఇక్కడ పని చేస్తున్న ఓ అదికారి మరొక చోటకు బదలీ అవుతుండటము అ వసూల్ల పర్వము ఒక్కోట ఇబయట పడుతున్నట్లు సమాచారము.ఇక్కడ పని చేస్తున్న కొందరు ఉద్యోగులు బదలీ పై వెళ్లుతున్న అ ఉగ్యోగి కలిసి రూ 3కోట్లు మేరా గోల్‌మాల్ చేసినట్లు అరోపనలు బలంగా వినిపిస్తున్నాయి.విజిలెన్సు ఎసిబి అదికారులు లోతుగా విచారిస్తే గోల్‌మాల్ బండారము బయటపడుతుందని అంటున్నారు. ఈ కులాయి కనెక్షన్‌లు రెండువిదాలు ఉంటాయి ఇళ్లకు డోమెస్టిక్ వ్యాపారులకు కమర్సిల్ కనెక్షన్‌లు ఇసతఉ ప్రబుత్వం ఇంటికి కనెక్షన్ ఇవడ్డనికి చలానా ఉన్న డబుబన కడితే యజమాని పేరు మీద కనెక్షన్ ఇస్తరు గతంలో కంప్యుటరుష్ల లేక పోవడముతో అదికారులు పుస్తకాల్లో రాసి ఒదే తెలుస్తోంది.మరో వైపు వ్యాపారప్తులకు హోటల్స్‌లాడ్జిలు అపార్టుమెంటు ఇలా కమర్సల్ కిందకి వస్తాయి వీటికి కనెక్షన్ ఇవ్వాంలటే ప్రభుత్వ నిబందనల ప్రకరాము లక్షల్లో డిపాజిట్ చేయాల్సిన ఉంటుంది. వ్యాపారుస్తులకు ఇచ్చే కనెక్షన్కఉ తప్పకుండా వాటర్‌కు సంబందము మీటరు బిగిస్తారు వెయ్యి లీటర్లు నీళ్ల వాడుకుంటే ప్రభుత్వానిక రూ 20 రూపాయలు చెల్లించాలి. అప్పట్లో అంటే దాదాపు 2000లీటర్ల నుండి కనెక్షన్ ఇస్తూ వస్తున్నారు. పుస్తకాల్లో నమోదు చేయడముతో లెక్కలు ఎవరికి తెయకుండా గుట్టుగా కొన్ని కమర్శియల్ కనెక్షన్‌ను ఇచ్చి బారీగా డిపాజిట్ వసూలు చేశారు. కానీ ప్రభుత్వ కాతాలో జమ లెక్కపోవడముతో వివేషము.ఇలా లెక్కలు చూపకుండ 3 కోట్లు బొక్కేశారని అరోపనులు వినిస్తోన్నాయి.దీనితో విజిలెన్సు అదికారులు విచారణ చేస్తే గోల్ మాల్ గోవిందం ఎంత అనేది తెలుతుందని అంటున్నారు.

## ఈ నెల 12న జిల్లా కోర్ కమిటి సమావేశం



**నంద్యాల టౌన్‌మే 7, ప్రభాతవార్త :**
నంద్యాల కోర్ కమిటి సమావేశము ఈనెల 12వ తేదిన ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు చెప్పారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ 12గతేది మంగళవారము జిల్లా పార్టి కార్యాలయంఈసమావేషము నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ప్రదానముగాగత నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పార్టి కార్యక్రమాలను సమీక్షించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పార్టి అదేశాల మేరకు జిల్లాలో పార్టి బలోపేతముపై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో బాగంగా మండల ఇంచార్జిలను నియమించాయని జిల్లా కార్యవర్గ సభ్యుల ఎంపిక జిల్లా కమిటిలో ఖాళీల భర్తి వంటి కీలక అంవాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.జిల్లాలో పార్టి మరింతక్షేత్ర స్థాయిలోకి తీసుకుకెళ్లిందుకు కోర్ కమిటి సభ్యుల నుంచి సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపారుఈ ప్రాముఖ్యత కలిగిన సమావేశానికి కోర్ కమిటి సభ్యులందరూ తప్పనిసరిగా నిర్ణిత సమయానికి హాజరుకావాలని అయన కోరారు.

## పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు



**నంద్యాలక్రైమ్ మే 7,ప్రభాతవార్త :**
విప్లవ జ్యోతి మన్యవీరుడుఅల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు నంద్యాల జిల్లా యస్‌పి అదేశాల మేరకు అర్మడు డియస్‌పిశ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భముగా అయనచిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భముగాడియస్‌పి మాట్లాడుతూ బ్రిటీస్ పాలనపై సాయుద పోరాటము చేసిన గొప్ప బారతీ స్వాతంత్ర సమరయోదుడని గాందిజీ సహాయ నిరాకరణ పోరాటము ద్వారానే స్వాతంత్రమొ వస్తుందని నమ్మారు ఏపి గినిజనులను సమీకర్చిఇ 1922 రంపా తిరుగుబాటు నాయకత్వము వంహించిన మొదటి వ్యక్తి సీతారామరాజు అన్నారు.

## కిక్ బాక్సింగ్ విజేతలను అభినందించిన పాణ్యం ఎమ్మెల్యే



**కర్నూలు అర్బన్ మే 7 ప్రభాతవార్త :**
వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో ఈస్ట్ గోదావరి రాజమహేంద్ర వర్మ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల మే 2 నుండి 3 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2026 కిక్ బాక్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 228 మంది బాల, బాలికలు.. పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కర్నూల్ కు చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారులు 13 బంగారు, 7 వెండి, 4 కాంస్య పతకాలను సాధించన్నడతో ప్యాణ్య నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చైర్మన్ త్రినాథ్ మరియు ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ బాలు రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర ఆచారి విజేతలను అభినందించారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే తస్మాత్ జాగ్రత్త

**నంద్యాల,క్రైమ్ మే 7,ప్రభాతవార్త :**
మద్య సేవించి వాహనాలు నడుపడము వల్ల ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న తరుణంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు చాలా కఠిన తరముగా ఉన్నాయి, మద్య ం సేవించి వాహనమునడిపిన వ్యక్తి మూడు రోజుల పాటు జైలు శిక్ష విదించిన ఉదంతము నంద్యాల మూడవపట్టణ పోలీసులు మద్యం తాగి వాహనము నడుపుతున్న తూర్పుగోదావరి జిల్లావేలమపేట కు చెందిన శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిపై సెక్షన్ 185 మోటారు వెహికల్స్ చట్టం ప్రకారము కేసు నమోదు చేఇ కోర్టులో హాజరు పరచగా రెండవ అదనపు జడ్జి శ్రీనివాసరెడ్డి 3 రోజుల సింపుల్ జైలు శిక్ష విదించారని మూడవ పట్టణ పోలీసులు చెప్పారు.

